దశ

నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM

సోమవారం 11 08 2025

సంపుటి 1 సంచిక 103

పేజీలు : 02

UDYAM / TS-09-0148996

చరిత్రలో ఈ రోజు

1926: ఆంధ్రప్రదేశ్ కు చెందిన ప్రముఖ రచయిత ఎక్కిరాల కృష్ణమాచార్య జననం (మ.1984).

1949: భారతీయ రిజర్వ్ బాంక్ కు 22వ గవర్నర్‌గా నియమితుడైన దువ్వూరి సుబ్బారావు జననం.(చిత్రంలో)

1953: నైపుణ్యం కలిగిన కుస్తీ యోధుడు హల్క్ హొగన్ జననం.

1960: చాద్ స్వాతంత్ర్యం పొందింది.

1962: ప్రముఖ కవి, రచయిత పూడిపెద్ది కాశీవిశ్వనాథ శాస్త్రి మరణం

2000: భారత సినీరంగంలో ప్రసిద్ధ నటుడు, నిర్మాత, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత పైడి జైరాజ్ మరణం (జ.1909).

2008: భారత దేశానికి చెందిన అభినవ్ బింద్రా ఒలింపిక్ క్రీడలలో స్వర్ణ గెలుచుకున్నాడు.



బీసీ రిజర్వేషన్లపై బీజేపీ ద్వంద్వ నీతి: సీపీఎం

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో హుజూరాబాద్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల కోసం చేసిన తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లకు మతం రంగు పులుముతూ, బీజేపీ ద్వంద్వ నీతిని అవలంబిస్తోందని ఆయన ఆరోపించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రిజర్వేషన్ల గురించి మాట్లాడకుండా, తెలంగాణలో మత రాజకీయాలకు పాల్పడుతోందని శంకర్ విమర్శించారు. ఈ కార్యక్రమంలో పలువురు సీపీఎం నాయకులు పాల్గొన్నారు

దశ హుజూరాబాద్

ముదిరాజ్ పోరాట సమితి ఆవిర్భావ సభను జయప్రదం చేయండి

రాష్ట్ర కార్యదర్శి కర్ణాకర్ పిలుపు

దశ, తుంగతుర్తి: ఈ నెల 12న మేడ్చల్లో జరగబోయే టీఎంపీఎస్ ఆవిర్భావ సభను ముదిరాజు సోదరులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కోలా కర్ణాకర్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. ఆదివారం తుంగతుర్తి మండల పరిధిలోని శ్రీ పట్టాభి రామచంద్ర స్వామి దేవాలయంలో సభకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముదిరాజు లను బీసీ డీ నుండి బీసీ ఏ లోకి మార్చాలని, పండుగ సాయన్న వర్ధంతి, జయంతి సందర్భంగా ప్రభుత్వం సెలవు ప్రకటించాలని డిమాండ్ చేశారు.

పిడిఎస్యూ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

దశ, మంచిర్యాల జిల్లా ప్రతినిధి : జిల్లా కేంద్రంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యూ) ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్ర విద్య, వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని పిడిఎస్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మార్క్స్ భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో శిక్షణ తరగతులకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి జగజంపుల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి డి శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షుడు పి సికిందర్, డి రాజ్ కుమార్, జిల్లా నాయకులు కార్తీక్, వంశీ శ్రావణ్ లు పాల్గొన్నారు.

ఇండియా, అమెరికా పచ్చళ్ల వ్యాపారం రూ. 20 వేల కోట్లు!

- 2023-24లో రూ. 36,958.80 కోట్లు ..
- 2024-25 తొలి ఆరునెలల్లోనే రూ. 29,016 కోట్ల విలువైన పచ్చళ్ళ ఎగుమతి.
- ఒక్క అమెరికానే రూ. 5,136 కోట్లు కాగా రూ. 2,766 కోట్లు యూకే దిగుమతి..!

దశ, హైదరాబాద్: భారతదేశం సుగంధ ద్రవ్యాలకు పుట్టినిల్లు. భారత్ ప్రపంచంలో అతిపెద్ద సుగంధ ద్రవ్యాల ఉత్పత్తిదారుగా మాత్రమే కాకుండా, అతిపెద్ద ఎగుమతిదారుగా కూడా నిలుస్తోంది. భారతదేశం ప్రతియేటా సుమారు రూ. 20,000 కోట్ల విలువైన పచ్చళ్ళు, పాపడ్‌లు, వివిధ రకాల సుగంధ ద్రవ్యాలను విదేశాలకు ఎగుమతి చేస్తోంది. ముఖ్యంగా కెనడా, యుకె, అమెరికాలో ఈ ఉత్పత్తులకు భారీగా డిమాండ్ ఉంది. 202324లో రూ. 36,958.80 కోట్ల విలువైన స్పైసెస్ ను ఎగుమతి చేయగా.. 202425 ఆర్థిక సంవత్సరంలో తొలి ఆరునెలల్లోనే భారత్ రూ. 29,016 కోట్ల (US$ 3.36 బిలియన్) విలువైన సుగంధ ద్రవ్యాలను ఎగుమతి చేసి రికార్డ్ నెలకొల్పింది. 2027 నాటికి 10 బిలియన్ డాలర్ల ఎగుమతిని భారత్ లక్ష్యంగా నిర్దేశించుకుంది. వీటిలో ఒక్క అమెరికానే రూ. 5,136 కోట్ల (US$ 594.82 మిలియన్) విలువైన స్పైసెస్ ను దిగుమతి చేసుకోగా.. రూ. 2,766 కోట్ల (US$ 320.36 మిలియన్) విలువైన సుగంధ ద్రవ్యాలను యూకే దిగుమతి చేసుకుంది. అమెరికాలో వీటి డిమాండ్ ప్రతియేటా 10% పెరుగుతోందని గణాంకాలు చెబుతున్నాయి. అమెరికా, కెనడా, యుకెలతో సహా అన్ని యూరప్ దేశాల్లో భారతీయ పచ్చళ్లకు, పాపడ్‌లకు డిమాండ్ ఎక్కువే. అక్కడి మార్టుల్లో ఇవి హాట్ కేకుల్లా అమ్ముడవుతాయి. చాలాసార్లు ఔట్ ఆఫ్ స్టాక్ బోర్డులు కూడా దర్శనం ఇస్తాయి.

అయితే ఇందుకు గల ప్రధాన కారణం భారత్ నుంచి విదేశాలకు పెరుగుతున్న భారీ వలసలు అంటున్నారు నిపుణులు. అలాగే విదేశీయుల్లో భారతీయ రుచుల పట్ల ఆసక్తి, ఆరోగ్యకరమైన సేంద్రీయ ఆహార ఉత్పత్తుల పట్ల పెరుగుతున్న ఆదరణ కూడా కారణమే అంటున్నారు.ఉదాహరణకు కెనడాలో భారతీయ రెస్టారెంట్లు, సూపర్ మార్కెట్లలో మామిడి, నిమ్మ వంటి పచ్చళ్ళు, భారత్ నుంచి ఎగుమతయ్యే బియ్యం, పాపడ్‌లకు గిరాకీ ఎక్కువగా ఉంది. అలాగే యుకెలో కూడా పచ్చళ్ళు, పాపడ్‌లు బ్రిటిష్ఇండియన్ వంటకాలలో ప్రధాన భాగంగా మారాయి.

భారత్ తన నిర్దిష్ట లక్ష్యాన్ని చేరాలంటే ఈ రంగంలో ఎదురయ్యే సవాళ్లు, అంతర్జాతీయ ఆహార భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఎగుమతులు ఉండటం, మార్కెట్ అడ్డంకులను అధిగమించాల్సిన అవసరం ఇంకా ఉన్నట్టు తెలుస్తోంది.

బీజేపీలోకి గువ్వల..

బీఆర్ఎస్‌పై సంచలన వాఖ్యలు

దశ, హైదరాబాద్: బీజేపీ రాష్ట్రకార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు సమక్షంలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బీజేపీలో చేరారు. గువ్వలకు రామచంద్రరావు కాషాయపు కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన గువ్వల బాలరాజు బీఆర్ఎస్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. దశాబ్దాలుగా కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు రాష్ట్రాన్ని దోపిడీ చేస్తున్నాయని గువ్వల బాలరాజు ఆరోపించారు. తాను అవకాశవాది కాదని.. అవకాశాలను వెతుక్కుంటూ వచ్చిన వాడిని అని గువ్వల ధీమా వ్యక్తం చేశారు. నాడు బీఆర్ఎస్‌లో చేరమని తనని ఎవరు అడగలేదని స్పష్టం చేశారు. రాజకీయంగా తనకు అచ్చంపేట జన్మనిచ్చిందని, కానీ అక్కడి ప్రజలకు చెప్పకుండా రాజీనామా చేసినందుకు క్షమించాలని కోరారు. రాజీనామా చేసిన తరువాత కాంగ్రెస్ నుంచి కూడా పిలుపు వచ్చిందని చెప్పారు.

ముంపు ప్రాంతాల్లో సీఎం ఆకస్మిక తనిఖీలు

అమీర్‌పేట్ బుద్ధనగర్, మైత్రివనం, బల్కంపేట తదితర ప్రాంతాల్లో పర్యటన

తీసుకోవలసిన చర్యలపై జీహెచ్ఎం , హైడ్రా కమిషనర్లకు పలు ఆదేశాలు..!

దశ, హైద్రాబాద్ : హైదరాబాద్ నగరంలో భారీ వర్షాల కారణంగా వరదలతో ముంచెత్తుతున్న ప్రాంతాల్లో ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఇటీవల తక్కువ సమయంలో విపరీతమైన వర్షం కురవడం, పలుచోట్ల వరదలు ముంచెత్తుతున్న ప్రాంతాలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన ముఖ్యమంత్రి గారు అలాంటి ప్రాంతాల్లో శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అమీర్‌పేట్ బుద్ధనగర్, మైత్రివనం, బాల్కంపేట తదితర ప్రాంతాల్లో వరద ముంపుతో ప్రభావిత కాలనీలను పరిశీలించారు. బుద్ధనగర్‌లో వరద నీటి డ్రెయిన్ సిస్టమ్‌ను పరిశీలించి అక్కడే అధికారులకు తగిన సూచనలు చేశారు. బస్తీకుంటను కొంతమంది పూడ్చేసి పార్కింగ్ కోసం వినియోగిస్తున్నారని స్థానికులు కొందరు ముఖ్యమంత్రి గారికి ఫిర్యాదు చేశారు. ఇటీవల పలు సందర్భాల్లో వరద నీరు నిలిచిన మైత్రీవనం వద్ద పరిస్థితిని పరిశీలించారు. స్థానికుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయా ప్రాంతాలను పరిశీలించిన తర్వాత తీసుకోవలసిన చర్యలపై జీహెచ్ఎంసీ కమిషనర్, హైడ్రా కమిషనర్లకు, అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు.

కొత్త గనులు, కొత్త ఉద్యోగాలకై కాంగ్రెస్ కృషి: మంత్రి గడ్డం వివేక్

దశ, మంచిర్యాల/ మందమర్రి : సింగరేణి సంస్థలో కొత్త గనులు, కొత్త ఉద్యోగాలు తీసుకువచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, కొత్త గనుల టెండర్ లో సింగరేణి సంస్థ సైతం పాల్గొనేలా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందని రాష్ట్ర కార్మిక, మైనింగ్, ఉపాధి కల్పన శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. ఆదివారం నియోజవర్గ పర్యటనలో భాగంగా ముందుగా మందమర్రి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం బి 1 క్వార్టర్ లో నియోజకవర్గంలోని ప్రభుత్వ అధికారులతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాల పురోగతిపై రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రోడ్లు డ్రైనేజీలు తదితర పలు అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణపై పంచాయతీరాజ్, మున్సిపల్, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కమిషన్ల కోసమే గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టులు చేపట్టిందని ఆరోపించారు. దేశంలో ఎన్నికల సరళిని ఈవిఎం లతో కొనసాగించాలని ఎన్నికల కమిషన్ ను రాహుల్ గాంధీ కోరితే, బీజేపీ తప్పుపడుతుందని, ఈవీఎం మిషన్ లు ఎన్నికల సమయంలో హాక్ అవుతున్నాయని ఆరోపించారు. ఎన్నికల ఓటింగ్ ప్రక్రియలో అవకతవకలకు తావు లేకుండా బ్యాలెట్ పద్ధతిని ప్రవేశపెట్టాలని అన్ని పార్టీలు కోరుతున్నాయని తెలిపారు.

రిటైర్‌మెంట్‌పై మాటమార్చిన మల్లారెడ్డి

దశ, హైద్రాబాద్ : రాజకీయాల నుంచి రిటైర్‌మెంట్‌పై మాజీమంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి మాటమార్చారు. రాజకీయాలకు దూరంగా ఉంటానని తాను అనలేదని క్లారిటీ ఇచ్చారు. దేశవ్యాప్తంగా విద్యాసంస్థలు పెడతానని మాత్రమే చెప్పానని స్పష్టం చేశారు. ప్రస్తుతం బీఆర్ఎస్‌లోనే ఉన్నానని.. ఆ పార్టీలోనే కొనసాగుతానని తేల్చిచెప్పారు. తాను తెలుగుదేశం, బీజేపీ పార్టీలోకి వెళ్లనని స్పష్టం చేశారు . జపాన్‌లో ఏ విధంగా రిటైర్‌మెంట్ ఉండదో.. రాజకీయానికి కూడా రిటైర్‌మెంట్ ఉండదని మాత్రమే తన మిత్రుడితో అన్నానని మల్లారెడ్డి చెప్పుకొచ్చారు. ఆదివారం జవహర్‌నగర్‌లో మల్లారెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మీడియాతో మాట్లాడారు.

బీసీ రిజర్వేషన్లు అడ్డుకుంటున్న బిజెపి నేతలు రాజీనామా చేయాలి: : సంకె రవి

దశ, మంచిర్యాల: బీసీ రిజర్వేషన్లు అడ్డుకుంటున్న బీజేపీకి చెందిన 8 మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇద్దరు మంత్రులు రాజీనామా చెయ్యాలని, బీసీ రిజర్వేషన్లకు మతం రంగు పూస్తున్న బిజెపికి బుద్ధి చెబుతామని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి పిలుపునిచ్చారు. సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపులో ఆదివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలు ప్రజా సంఘాలు మద్దతు తెలుపుతూ ధర్నా లో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సంకె రవి మాట్లాడుతూ, అనేక సంవత్సరాలుగా మేమెంతో మా వాటా అంతా కావాలని బీసీలు అనేక పోరాటాలు చేస్తూ వస్తున్నారని, తమకు చట్టబద్ధంగా దక్కాల్సిన హక్కులు, రిజర్వేషన్లు అమలు చెయ్యాలని డిమాండ్ చేయడం జరుగుతుందని తెలిపారు.

దశ సూర్యాపేట ప్రతినిధి

సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆదివారం వైభవోపేతంగా బోనాల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీ ఊర ముత్యాలమ్మ తల్లి దేవాలయంతో పాటు తిరుమలనగర్ లో గల భేచిరాగ్ మాదారం ముత్యాలమ్మ తల్లి దేవాలయాల్లో నిర్వహించిన బోనాల పండుగ వేడుకకు మాజీమంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.



ప్రశాంత వాతావరణంలో ముత్యాలమ్మ అమ్మవారి బోనాల పండుగ పండగలు జరుపుకోవాలని ఏఐసీసీ సభ్యుడు సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి లు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఊర ముత్యాలమ్మ అమ్మవారి బోనాల పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి విచ్చేసిన భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

సూర్యాపేటలో నూతనంగా ఎన్నికైన అగ్రికల్చర్ మార్కెట్ అడ్డి అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులు ఆదివారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి ఆయన శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు తూడి విద్యాసాగర్, ఉపాధ్యక్షులు సోమ సోమేశ్వరరావు, ఇమ్మడి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల రవికుమార్, సహాయ కార్యదర్శి బోనగిరి వెంకటేశ్వర్లు, కోశాధికారి ఉప్పల నరసింహారావు, గుమస్తా కొదమనూరి కమలాకర్ తదితరులు పాల్గొన్నారు

దశ
నిజం.. నిర్భయంగా..

బోనాల పండుగకు భారీ బందోబస్తు: డిఎస్పి ప్రసన్నకుమార్

దశ, సూర్యాపేట ప్రతినిధి : బోనాల పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సుమారు 200 మందితో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్ తెలిపారు. ఆదివారం పూర ముత్యాలమ్మ అమ్మవారి బోనాల పండుగ రోజున దేవాలయానికి విచ్చేసే భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పీ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ.. బోనాలు చెల్లించేందుకు వచ్చే మహిళలు వారి విలువైన వస్తువుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే సమీపంలో ఉన్న పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. డిఎస్పి వెంట సిఐలు రాజశేఖర్, నాగేశ్వరరావు, నరసింహారావులు ఉన్నారు.

02
సోమవారం
11-8-2025
WWW.DASHANEWS.COM

24 గంటల్లోనే దొంగతనం కేసును ఛేదించిన పోలీసులు.. నిందితుడిని అరెస్ట్, సొత్తు స్వాధీనం

❖ సీసీ కెమెరాల ప్రాముఖ్యతను చాటిచెప్పిన ఘటన

❖ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్

దశ, మంచిర్యాల : రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దొంగతనం కేసును కేవలం 24 గంటల్లోనే ఛేదించి, నిందితుడిని చాకచక్యంగా పట్టుకుని, దొంగిలించబడిన పూర్తి సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ తెలిపారు. ఆదివారం రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆగస్టు 8న రామకృష్ణాపూర్ లోని పద్మావతి కాలనీకి చెందిన మేకల రాజయ్య, తన నూతన గృహంలో కుటుంబ సభ్యులతో కలిసి వరలక్ష్మి వ్రతం జరుపుకొని, అదే రోజు తన నూతన ఇంట్లో రాత్రి నిద్రకు ఉపక్రమించగా, మరుసటి రోజు లేచి చూసేసరికి, బ్యాగులో ఉంచిన సుమారు 13 తులాల బంగారు ఆభరణాలు కనిపించలేదు. దీంతో వెంటనే బాధితుడు రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, ఎస్ఐ జి రాజశేఖర్ కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. కేసు ప్రాముఖ్యతను గుర్తించిన రామగుండం పోలీస్ కమీషనర్ అంబార్ కిషోర్ యూ ఆదేశాల మేరకు, మంచిర్యాల డీసీపీ ఏ భాస్కర్ ఉత్తర్వుల ప్రకారం, బెల్లంపల్లి ఏసీపీ ఏ రవికుమార్ ప్రత్యక్ష పర్యవేక్షణలో దర్యాప్తును ముమ్మరం చేశారు. మందమర్రి సీఐ కే శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్ఐ జి రాజశేఖర్, మందమర్రి ఎస్ఐ ఎస్ రాజశేఖర్, సీసీఎస్ ఎస్ఐ లు మధుసూదన్, లలిత లు తమ సిబ్బందితో కలిసి నాలుగు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి, ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా, దొంగతనం జరిగిన ప్రాంతంలోని సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించగా, ఒక వ్యక్తి అనుమానాస్పదంగా తిరుగుతున్నట్లు పోలీసులు గుర్తించారు. ఆగష్టు 10న అమ్మాగార్డెన్ ఏరియాలోని సీసీ ఫుటేజీని పరిశీలించగా, అదే వ్యక్తి అక్కడ కనిపించడంతో పోలీసులు వెంటనే ఆ ప్రాంతానికి చేరుకోగా, పోలీసులను చూసిన నిందితుడు పారిపోయేందుకు ప్రయత్నించడంతో, పోలీస్ బృందాలు అతడిని చాకచక్యంగా పట్టుకొని, అతని వద్ద ఉన్న బ్యాగును తనిఖీ చేయగా, దొంగిలించబడిన బంగారు ఆభరణాలు లభ్యమయ్యాయి. విచారణలో నిందితుడు నేరం అంగీకరిస్తూ ఆగస్టు 09న పద్మావతి కాలనీలో దొంగతనం చేసినట్లు అంగీకరించాడు. దొంగిలించిన బంగారాన్ని అమ్మేందుకు వెళ్తుండగా పట్టుబడినట్లు తెలిపాడు. నిందితుడు మంచిర్యాల రాజీవ్ నగర్ చెందిన జాడి సురేష్ గా గుర్తించి అతనిపై కేసు నమోదు చేశామన్నారు. నిందితుడిపై గతంలో 05 కేసులు నమోదు అయ్యాయని తెలిపారు.

పోలీసులు నిందితుడి వద్ద నుండి పూర్తి సొత్తు అయిన 13 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకుని, కోర్టులో హాజరుపరిచి, రిమాండ్కు తరలించారు. ఈ సందర్భంగా కేసును 24 గంటల్లో ఛేదించి, అత్యంత ప్రతిభ కనబరిచిన మందమర్రి సీఐ కే శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్ఐ జి రాజశేఖర్, మందమర్రి ఎస్ఐ ఎస్ రాజశేఖర్, సీసీఎస్ ఎస్ఐ లు మధుసూదన్, లలిత, హెడ్ కానిస్టేబుళ్ళు హేమసుందర్, సత్తయ్య, సిబ్బంది జంగు, రాము, రాజేశ్వర్ రావు, వెంకటేష్, రాకేష్, మహేష్, సీసీఎస్ కానిస్టేబుళ్ళు సతీష్, శ్రీనివాస్ లను ఏసీపీ రవికుమార్ ప్రత్యేకంగా అభినందించి, రివార్డులు అందజేశారు.

ఆపదలో అండగా నిలిచిన తోటి స్నేహితులు

❖ మృతుని కుమార్తె పేరు మీద రూ. 50 వేలు ఫిక్స్డ్ డిపాజిట్ చేసిన స్నేహితులు

దశ, యాచారం : తమతోపాటు పదవ తరగతి వరకు కలిసి చదువుకున్న స్నేహితుడు హార్ట్ స్ట్రోక్ తో కొన్ని రోజుల క్రితం మృతి చెందాడు. 2008—09 పదవ తరగతి పూర్వ విద్యార్థుల్లో ఒకరైన యాచారం మండలంలోని చౌదర్ పల్లి గ్రామానికి చెందిన మారోజు సద్గుణ చారి కొన్ని రోజులక్రితం హార్ట్ స్ట్రోక్ తో మృతి చెందాడు. సద్గుణ చారి కి ఒక కూతురు , కుమారుడు ఉన్నారు. తోటి పూర్వ విద్యార్థులు అంతా ఏకమై తన కుమార్తె పేరు మీద రూ. 50 వేలు ది హైదరాబాద్ డిస్ట్రిక్ కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకులో 15 సంవత్సరాలుగా డబ్బులు ఫిక్స్డ్ డిపాజిట్ చేశారు. ఆదివారం రిసిప్ట్ ను సద్గుణ చారి భార్యకు అందజేశారు. దీనిపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్నేహంలోనే కాదు ఆపదలో కూడా అండగా ఉంటామని నిరూపించారు.

భక్తి శ్రద్ధలతో బోనాల పండగను జరుపుకోవాలి

❖ టూరిజం బోర్డ్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

దశ, సూర్యాపేట: బోనాల పండుగ సందర్భంగా మహిళలు తమ మొక్కులు సమర్పించి సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని తెలంగాణ టూరిజం బోర్డు చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పిలుపునిచ్చారు ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఊర ముత్యాలమ్మదేవాలయంలోకుటుంబ సమేతంగా విచ్చేసి బోనం సమర్పించారు ఈ సందర్భంగా ముత్యాలమ్మ అమ్మవారికి చీర సారే సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఊర రామూర్తి యాదవ్, షఫీ, పిల్లల రమేష్ నాయుడు, ఫారుక్, యాట వెంకన్న, ధర్మ, నిమ్మల వెంకన్న తదితరులు ఉన్నారు.

అనాథ పిల్లలకు అండగా నిలిచిన ఎన్నారై పెద్దబోయిన అరుణ్

దశ, తుంగతుర్తి: తుంగతుర్తి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఇటీవల తల్లిదండ్రులను కొల్లోయి అనాథలుగా మారిన ఇద్దరు ఆడపిల్లలను తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన ఎన్నారై పెద్దబోయిన అరుణ్ కుమార్ సోదరుడు అజయ్ అతని మిత్రులు తమవంతు సహాయంగా 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆదివారం అరుణ్ మిత్ర బృందం ఆధ్వర్యంలో ఆ ఆర్థిక సహాయాన్ని ఆ ఇద్దరు అమ్మాయిలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దబోయిన అజయ్ కుమార్, సతీష్, గోపగాని రమేష్ గౌడ్, గోపగాని శ్రీను, తడకమళ్ళ రవికుమార్, బొజ్జ సాయి కిరణ్, పోలేపల్లి అశోక్, కటకం లోకేష్, శివ, మల్లికార్జున్, శ్రీకాంత్, మనోజ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బోనమెత్తిన జె కుటుంబ సభ్యులు

❖ అమ్మవారికి ప్రత్యేక పూజలు

దశ, సూర్యాపేట ప్రతినిధి : పట్టణంలోని 23వ వార్డు మాజీ వార్డు కౌన్సిలర్ వల్దాస్ సౌమ్య జానీ(జె) వారి ఆధ్వర్యంలో ఆదివారం రోజున పట్టణంలోని శ్రీశ్రీశ్రీ ఊర ముత్యాలమ్మ అమ్మవారికీ ఘనంగా బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ నగర్ కాలనీవాసులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 10 బ్లాక్ డేగా నిరసన దళిత క్రైస్తవ సంఘం

దశ, ఓయూ: దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్లు కల్పించాలని ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. ఓయూ విద్యార్థి సంఘం క్రైస్తవ జేఏసీ అధ్యక్షుడు గడ్డం అశోక్ ఆధ్వర్యంలో ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద క్రైస్తవులకు రిజర్వేషన్లను తొలగించిన ఆగస్టు 10న బ్లాక్ డేగా నల్ల రిబ్బన్లను కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గాలి వినోద్ కుమార్ మాట్లాడుతూ షెడ్యూల్ క్యాస్ట్ వారికి ఏ మతం తీసుకున్నా రాజ్యాంగంలో పొందుపరచిన ఎస్సీ హోదా, రిజర్వేషన్ కల్పించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ నాటానియల్ పాస్టర్ బక్క ఎలియా, మత్తయ్య , రాజు,జాన్, సి ఏ డానియల్, మల్లి కంటి అశోక్,ఆర్పీఐ ఏపీ తెలంగాణ ఇంచార్జి మెజార్ చంద్రకాంత్ శ్రీకాంత్ ముస్లిం బుద్ధిస్ట్ నాయకులు పాల్గొన్నారు

రైతులు రైతు బీమా నమోదు సద్వినియోగం చేసుకోవాలి

దశ, అడ్డగూడూర్: రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమార్థం అమలు చేస్తున్న రైతు బీమా పథకం 2025 పాలసీ సంవత్సరానికి నమోదులు కొనసాగుతున్నాయి. 05.06.2025 నాటికి కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలు పొందిన రైతులు తక్షణమే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారులను సంప్రదించి నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు. ఆగస్టు 13 చివరి తేదీ కావున ఆలస్యం చేయకుండా వెంటనే నమోదు చేసుకోవాలని అధికారులు రైతులకు విజ్ఞప్తి చేశారు

అనాథ గృహ విద్యార్థులకు విరాళం

దశ, ఎల్బీనగర్ : ఎల్బీనగర్ లోని అనాథ విద్యార్థి గృహంలో మలక్ పేటకు చెందిన సత్యశక్తి మహిళా కమిటీ సభ్యులు రాఖీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గృహ విద్యార్థులకు అందరికీ రాఖీలు కట్టి, రూ. లక్ష విలువైన స్కూల్, కాలేజీ బ్యాగ్స్, గొడుగులు, లంచ్ బాక్స్ లు, సబ్బులు, స్నాక్స్ కిట్స్ అందజేశారు. ఈ సందర్భంగా అగర్వాల్ సమాజ్ సెంట్రల్ కమిటీ కార్యదర్శి డాక్టర్ సీమా జైన్ మాట్లాడుతూ.. అనాథ విద్యార్థి గృహం ఒక అద్భుతమైన వసతి గృహమన్నారు. కమిటీ వారు అనాథ పిల్లలను చేరదీసి వారికి భోజన, వసతి, విద్యా, వైద్యంతో పాటు సకల సౌకర్యాలు కల్పించి, వారి భవిష్యత్తుకు నిరంతరంగా కృషి చేస్తున్న కమిటీ సభ్యులను అభినందించారు. అనంతరం విద్యార్థులకు విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ కోశాధికారి అంచల్ గుప్తా, మలక్ పేట శాఖ ప్రెసిడెంట్ రాణి మిట్టల్, కార్యదర్శి నీతి అగర్వాల్, పుష్ప అగర్వాల్, కాంతా బన్సాల్, మీనా అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు. అనాథ విద్యార్థులకు వస్తువులు అందచేసిన సత్యశక్తి మహిళా సభ్యులకు గృహ అధ్యక్షుడు మార్గం రాజేశ్ కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజాక్షేమం కొరకే ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ

దశ, మంచిర్యాల / మందమర్రి : ప్రజల క్షేమం కొరకే ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఎల్లప్పుడూ పనిచేస్తుందని సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీమొద్దీన్, ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభుదేవ్ లు తెలిపారు. మందమర్రి పట్టణంలో నూతనంగా నిర్మించిన రైల్వే పై ఓవర్ వంతెనపై గత కొద్ది కాలంగా వరుసగా పడుతున్న వర్షాల కారణంగా గుంతలు ఏర్పడి, ప్రమాదకరంగా మారడంతో ఆదివారం ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గుంతలను తాత్కాలికంగా పూడ్చి వేశారు. ఈ సందర్భంగా అజీమొద్దీన్, ప్రభుదేవ్ లు మాట్లాడుతూ, రైల్వే పై ఓవర్ వంతెన పై ఏర్పడిన గుంతలు ప్రమాదకరంగా మారడంతో, గుంతలను తాత్కాలికంగా పూడ్చి వేయడం జరిగిందని తెలిపారు. ఈ వంతెనపైనా రాత్రి సమయంలో సింగరేణి కార్మికుల తమ ద్విచక్ర వాహనాలపై విధులకు వెళ్లి రావడం జరుగుతుందని, ఒకానొక సమయంలో గుంతలు కనపడక రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని, వంతెన కు మరమ్మతులు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ జిల్లా అధ్యక్షుడు నందిపాట రాజ్ కుమార్, కార్యదర్శి గాండ సంజీవ్, సభ్యులు ఎండి జావిద్ పాషా, అబిద్, చరణ్, రాజు లు పాల్గొన్నారు.

లాభాల ప్రకటన ఆలస్యంపై గుర్తింపు సంఘం వైఖరి తెలపాలి

❖ ఎస్సీఈయు నాయకులు ఎస్ వెంకటస్వామి, అల్లి రాజేందర్

దశ, మంచిర్యాల: సింగరేణి యాజమాన్యం ఆగస్టు మాసం వచ్చిన ఇంకా గత ఆర్థిక సమస్య 202425 లో సింగరేణికి వచ్చిన లాభాలు ప్రకటించకుండా ఉండే వైఖరి సరికాదని, గుర్తింపు సంఘం ఏఐటియుసి ఈ విషయంలో మిన్నకుండటం సరైనది కాదని, వెంటనే లాభాలు కార్మికులకు తెలియజేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ లు డిమాండ్ చేశారు. జిల్లాలోని రామకృష్ణాపూర్ లోని యూనియన్ కార్యాలయంలో యూనియన్ ఏరియా ఉపాధ్యక్షుడు వడ్లకొండ ఐలయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏరియా ముఖ్య కార్యకర్తలకు సేఫ్టీ తో పాటు ఇతర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ వెంకటస్వామి, అల్లి రాజేందర్ లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు వడ్లకొండ ఐలయ్య, అలవాల సంజీవ్, జోరుక వెంకటేష్, వివిధ గనుల ముఖ్య నాయకులు జడల ప్రవీణ్, ఆగిడి రాజ్ కుమార్, నాగవెల్లి శ్రీధర్, ధనిశెట్టి సురేష్, బద్రి ఆదర్శ్, లింగాల రమేష్, మాహమ్మద్ తాజుద్దీన్, నాగరాజు లు పాల్గొన్నారు.

శరీర దానంతో కోటయ్య సజీవుడు

❖ ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు టంగుటూరు కోటయ్య మృతి

దశ సూర్యాపేట ప్రతినిధి : సీనియర్ స్వాతంత్ర్య సమరయోధుడు టంగుటూరు కోటయ్య వయోభారంతో మృతి చెందారు. పట్టణంలోని చర్చి కాంపౌండ్ లో నివాసం ఉంటున్న కోటయ్య మరణం పట్ల స్పందన అవయవ దాన సేవా సంస్థ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసింది. ఈ సందర్భంగా టంగుటూరు కోటయ్య పార్థివ దేహాన్ని కుటుంబ సభ్యుల అనుమతితో స్పందన సేవా సంస్థకు అప్పగించగా వైద్య విద్యార్థుల పరిశోధన నిమిత్తం కోటయ్య మృతదేహాన్ని దిండిగల్ అరుంధతి వైద్య కళాశాలకు అందజేశారు. మరణవార్త తెలియగానే స్పందన సేవా సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు గుండా రమేష్, మిట్ట కోల కోటయ్య, కోశాధికారి హనుమాన్ల పిచ్చిరెడ్డి సంస్థ సభ్యులు శ్రీనివాసులు దివంగత టీ కోటయ్య మృతదేహానికి పుష్పమా ల లు అర్పించి ఘన నివాళులు తెలియజేశారు. శోకాతప్త హృదయాలతో అశ్రు నివాళులు అందించారు. అవయవ దాన జాతీయ పక్షోత్సవాలలో వారు దివికేగడం యాదృచ్ఛికమైనప్పటికీ వారి మృతి అందరినీ కలిచివేసింది.

హైదరాబాద్‌కు గేట్ కాదు.. గవర్నెన్స్ కావాలి

❖ ల్యాండ్ మార్క్ ప్రచారాలు మానుకొని, లీడర్‌షిప్‌పై దృష్టి పెట్టాలి:

❖ బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై సతీశ్‌రెడ్డి విమర్శనాస్త్రాలు

దశ, రంగారెడ్డి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రచార ఆర్భాటాలకు పరిమితమై.. పాలనను గాలికి వదిలేసింది. సీఎం రేవంత్‌రెడ్డి కక్ష సాధింపు రాజకీయాలపై దృష్టి పెట్టి ప్రజల కనీస అవసరాలపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. కోటిన్నర జనాభా కలిగిన హైదరాబాద్ నగరంలో ప్రజలకు కనీస సౌకర్యాలు అందించలేని దుస్థితిలో ప్రభుత్వం, పాలనా యంత్రాంగం మొద్దునిద్ర పోతున్నాయి. వర్షాకాలం రాకముందే వరద నీటి వ్యవస్థకు మరమ్మతులు చేపట్టాలన్న సోయి కూడా లేకుండా సర్కారు అలసత్వం వహించింది. దీంతో చిన్నపాటి వర్షాలకే నగరంలోని రోడ్లు, ఫ్లైఓవర్లు చెరువుల్ని తలపిస్తున్నాయి. హడావుడిగా మేల్కొన్న ప్రభుత్వం మూసీ నది ప్రక్షాళన, వరద నీటి నిర్వహణకు పరిష్కారాలు అంటూ సమీక్షల పేరుతో మభ్యపెడుతోంది. వర్షాలు వచ్చిన తర్వాత టైమ్పాస్ సమీక్షలు పెడితే ఉపయోగమేంటి.

మే, జూన్ నెలల్లో చేయాల్సిన పనులను ఆగస్టులో చేపట్టడం రేవంత్‌రెడ్డి చేతగాని పాలనకు నిదర్శనం. మాదాపూర్ ఫ్లైఓవర్పై డ్రెయిన్స్ రిపేర్ చేయకపోవం వల్ల నీరు నిలిచిపోవడం, కొండ నాలుకకు సమస్య వస్తే ఉన్న నాలుకను ఊడగొట్టడం అన్న చందంగా ప్రభుత్వం ఫ్లైఓవర్కు డ్రిల్లింగ్ చేసి, నీరు తొలగించడం విడ్డూరం. ఇదంతా చూసిన జనాలు... ప్రభుత్వంపై దుమ్మెత్తిపోస్తుంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిద్ర మేల్కొన్నట్టు నటిస్తోంది. ఇంతటి నిర్లక్ష్యంతో పాలనను పట్టించుకోకుండా గేట్వేలు, ఐకానిక్ బిల్డింగ్లు అంటూ ఆర్భాటపు ప్రకటనలు మానుకోవాలి. పాలనపై దృష్టి పెట్టాలి.

హబ్సిగూడ వాసులకు అందుబాటులో కాంచీపురం పట్టు వస్త్రాలు

దశ, నాచారం: హబ్సిగూడ లోని స్ట్రీట్ నెంబర్ 8 బృందావన కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన కాంచీపురం కామాక్షి వెడ్డింగ్ సిల్క్ సెంటర్ ను ఆదివారం కంచిపురం కామాక్షి సిల్క్స్ యాజమాని ఆనంద్ తో కలిసి మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ హబ్సిగూడలో నాణ్యతతో కూడిన పట్టు వస్త్రాలను వినియోగదారులకు అందించేందుకు కాంచీపురం కామాక్షి సిల్క్స్ ను ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయం అన్నారు.